మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 03-08-2025 | సంపుటి : 14 | సంచిక :58 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 03-08-2025 | Volume :14 | Issue:58 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్..

## కేసు నమోదుకు ఆదేశం..



మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావాపై న్యాయస్థానం విచారణ జరిపింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. నాంపల్లి కోర్టు ఆదేశించింది. గతంలో ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడిన మంత్రి.. సమంత విడాకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. విడాకుల అంశంలో మాజీ మంత్రి కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఆయన పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది.

కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను బీఎన్ఎస్ 356 కింద కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఇదే సమయంలో మంత్రి తరపు న్యాయవాది అభ్యంతరాలను న్యాయస్థానం తోసిపుచ్చింది. కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని.. కేసు నమోదుకు ఆదేశాలివ్వాలన్న కేటీఆర్ తరఫు న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. మరోవైపు ఈ అంశంపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. కేసు నమోదుపై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కోర్టు నుంచి నోటీసు వచ్చిన తర్వాత దీనిపై స్పందిస్తానని చెప్పారు.

# ఇక తేల్చేద్దాం రండి..

## తెలంగాణలో సరికొత్త స్పోర్ట్స్ పాలసీ..

## సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

లెటజ్ స్టార్ట్ ది గేమ్ అంటోంది తెలంగాణలో రేవంత్ సర్కార్.. పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది. హైదరాబాద్ %ఎ×జజ% వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.

ఉద్యమంలో ముందుభాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళ్లు, క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు.

చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం.. క్రీడల విషయంలో మాత్రం ఎందుకు బలహీనంగా ఉన్నాం.. అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. భారత్‌కు బలమైన క్రీడావేదిక కావాలి.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.



## బనకచర్ల ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం..

హైదరాబాద్: పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదని, వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ఇవాళ (శనివారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్ చేశారు. తానే స్వయంగా తన లెటర్ హెడ్‌పై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని స్పష్టం చేశారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. బనకచర్లపై తమ స్టాండ్ క్లియర్‌గా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని..




## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి!



సోషల్ మీడియా వేదికగా దివంగత అరుణ్ జైట్లీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. రాహుల్ గాంధీ తన స్వార్థ రాజకీయాల కోసం మృతుడిని లాగడం దయనీయమే కాదు, నీచమైనది. అరుణ్ జైట్లీ ఆగస్టు 2019లో మరణించారు. వ్యవసాయ చట్టాలు 2020లో ప్రవేశపెట్టాం.. రాజకీయాల కోసం మన మధ్యలో లేని వారిని దురుద్దేశంతో కించపరచడం సరికాదు. రాహుల్ గాంధీ ఇలాంటి నీచమైన రాజకీయాలను ఆశ్రయించడం ఇదే మొదటిసారి కాదు. మనోహర్ పారికర్ తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పుడు, ఆయన తన సందర్శనను రాఫెల్ రక్షణ ఒప్పందంపై రాజకీయం చేశారు. రాహుల్ గాంధీ అరుణ్ జైట్లీ కుటుంబానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి..

హైదరాబాద్: మాతృత్వం కోసం తపిస్తున్న దంపతుల ఆశను ఆసరాగా చేసుకుని, ఐవీఎఫ్, సరోగసీని వ్యాపారంగా మార్చి దందాకు పాల్పడుతున్న ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సృష్టి తరహా ఘటనలు పునరావృతం అవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐవీఎఫ్ క్లినిక్‌లలో తనిఖీలు, నియంత్రణ కోసం ఉన్నతాధికారులతో కమిటీని నియమించాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ మేరకు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నేతృత్వంలో ఆరోగ్యశ్రీ సీఈవో, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ సభ్యులుగా కమిటీని నియమిస్తూ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ నేతృత్వంలో ప్రైవేటు ఐవీఎఫ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా సెంటర్లపై ఇదివరకే నమోదైన కేసుల వివరాలు సేకరించాలని సూచించారు. ఆయా సెంటర్ల అనుమతులు, రిజిస్ట్రేషన్ల వ్యాలిడిటీ వంటి అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేసి, నివేదిక అందించాలని ఈ కమిటీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.



## రేవంత్‌రెడ్డి.. ఓ డమ్మీ సీఎం



### తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు

- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు

హనుమకొండ(వరంగల్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక.. ప్రజలకు ముఖం చూపించలేక సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లుడు.. కాంగ్రెస్ పెద్దల కాళ్లు మొక్కుడు చేస్తున్నాడని ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు విమర్శించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మెల్సీ రవీందర్‌రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. 2023 నవంబరులో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పునిచ్చిందన్నారు. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటీషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని అత్యున్నత ధర్మాసనం తెలిపిందని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల సభ్యత్వం వెంటనే రద్దు అయ్యేలా చట్టాన్ని మార్చాలని కోరారు.

ప్రజలు నమ్మి కాంగ్రెసను గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రవీందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చేతుల్లోనే కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్‌గా మారిందని అన్నారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని, సెక్రటేరియేట్‌లో ప్రభుత్వ అధికార యంత్రాంగంతో సమీక్షలు జరపడానికి ఆమె ఎవరు అని ప్రశ్నించారు. సంగారెడ్డి ఫ్యాక్టరీ అగ్నిప్రమాదం ఘటనలో మంత్రులతో సమీక్ష చేయడంపై మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి డమ్మీ సీఎం అని లీడర్‌కు, క్యాడర్‌కు ఎప్పుడో తెలిసిపోయిందని అన్నారు. రేవంత్‌ను పక్కకు బెట్టి మీనాక్షి నటరాజన్ తెలంగాణలో పాదయాత్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెసపార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, బుద్దె వెంకన్న, కోడెపాక దేవమ్మ, పోలెపల్లి రాంమూర్తి, వీరేందర్, నయీమొద్దీన్, మహేందర్, మూటిక రాజు, రమేష్, శ్రీకాంతాచారి, సతీష్, గౌస్‌ఖాన్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ కౌంటర్



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు-2024లో 'రిగ్గింగ్' జరిగిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. భారత ఎన్నికల కమిషన్ పై చేసిన వ్యాఖ్యలను సవాలు చేశారు. ఈసీఐపై ఆయన (రాహుల్) వద్ద ఆధారాలుంటే 'ఆటంబాంబు' పేల్చాలని సవాలు చేశారు. లోక్‌సభ ఎన్నికలు రిగ్గింగ్ చేయవచ్చునీ, రిగ్గింగ్ చేశారని రాహుల్ చెప్పడానికి ఆధారాలు ఉంటే వాటిని చూపించాలని అన్నారు. 'ఎన్నికల కమిషన్ రిగ్గింగ్ చేసిందనడానికి ఆధారాలతో కూడిన ఆటంబాంబు సిద్ధం చేశానని ఆయన చెబుతున్నారు. ఆటంబాంబు ప్రూఫ్స్ అనేవి ఉంటే ఆయన వెంటనే ఆటమిక్ పరీక్ష జరపాలి. అసలు నిజం ఏమిటంటే.. ఆయన దగ్గర ఎలాంటి ఆధారాలు కానీ సాక్ష్యాలు కానీ లేనేలేవు' అని రాజ్‌వాథ్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. రాహుల్ గాంధీ ఇంతకుముందు కూడా పార్లమెంటులో భూకంపం సృష్టిస్తామంటూ మాట్లారని, అవన్నీ అనవసరమైన మాటలేనని రాజ్‌నాథ్ అన్నారు. ఈసీఐ

2 లో

## రాహుల్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ కౌంటర్

ఎలాంటి సందేహాలకు తావులేని సమగ్రతను కలిగి ఉందని కొనియాడారు.రాహుల్ వార్షిక లీగల్ సదస్సులో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలను రిగ్గింగ్ చేశారని ఆరోపించారు. 80 లోక్‌సభ నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని చెప్పడానికి తన వద్ద ఆధారులు ఉన్నాయని తెలిపారు. ఇండియాలో ఎన్నికలకు ఎప్పుడో కాలంచెల్లిపోయిందని, దీనిపై ఆరునెలల పాటు కాంగ్రెస్ పార్టీ ఇన్వెస్టిగేషన్ చేసిందని తెలిపారు. చాలా తక్కువ మెజారిటీతో ప్రధాని తన పదవును నిలబెట్టుకున్నారనీ, 15 సీట్లతో మోదీ ప్రధాని అయ్యారని, ఆ సీట్లు లేకుండా ప్రధాని మోదీకి పదవి దక్కేది కాదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో లక్షన్నర ఓట్లు ఫేక్ అని తెలిందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇవన్నీ బయటపెడతామని చెప్పారు. 100 శాతం తమ వద్ద ఆధారాలున్నాయని తెలిపారు.

## బనకచర్ల ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం.. ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం

గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. బీఆర్ఎస్ గాలి మాటలు తప్ప వాస్తవం లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఎంతటి పోరాటానికి అయినా తాము సిద్ధమని ఉద్ఘాటించారు. కేంద్ర బీజేపీతో టీడీపీ పొత్తు ఉందని మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పోలవరం బనకచర్ల ఇల్లీగల్ ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకు అర్హులైన వితంతు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

### తహసిల్దార్ హరి కిషోర్ శర్మ



**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 02)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వితంతు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా 18 - 59 సంవత్సరాల వయసు కల్గిన, 12-04-2017 తరువాత భర్త మరణించిన స్త్రీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 వేల రూపాయలు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వితంతు మహిళలు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ,కులం సర్టిఫికెట్స్, కుటుంబం మొత్తం సభ్యుల ఆధార్ కార్డులు,భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్,ఏపీఎం వద్దనుండి ఎన్ఓసి,నోటరీ,పాస్ ఫోటోలను జతపరచి ధరఖాస్తును తహసిల్దార్ కార్యాలయం నందు అందజేయాలని తెలియచేశారు.

## మార్కెట్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి



**కాజీపేట ఆగస్టు 2నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 63వ డివిజన్లోని కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో ఉన్న అన్ని సమస్యలను త్వరగా తీరుస్తామని డివిజన్ ని అభివృద్ధి వైపు నిధులు ఇచ్చి సహకరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో క్రాంతి భరత్ కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ ( బబ్లు ) పోగుల రాకేష్ సయ్యద్ ఆసిఫ్ సాంబయ్య వెంకట్ వెజిటబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ బిక్షపతి ఏసు చిన్న విజయ్ కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భోజనం

**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణంలోనే అన్నా క్యాంటీన్ లో లింగసముద్రం మండల విశ్వనాథ పురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఉన్న వీరాస్వామి వారి సతీమణి శారదాల కుమార్తె పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజు మధ్యాహ్నం భోజనం ,స్వీట్స్ హాట్స్ కేక్ పేదలకు ఉచితంగా ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు చిలకపాటి మధు వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ ఖాదర్ భాష ఉన్నం వెంకటస్వామి ఉప్పుటూరి మాధవరావు మేడ మల్లికార్జున గోకరాజు రామకృష్ణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరు శైలజ పట్టణ పార్టీ మాజీ అధ్యక్షురాలు గుండవరపు లక్ష్మి, రాణి, రత్తమ్మ ,పార్వతి ,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలో సుఖ సంతోషాలు

### జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. బ్రహ్మారెడ్డి

### జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కొత్తపేట ఆగస్టు 2 (నమస్తే హైదరాబాద్):**శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదులోని కొత్తపేట జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్య లక్ష్మి జాతీయ జనరల్ సెక్రటరీ కృష్ణాజి ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని శాస్త్రీయ దృక్పథం మాత్రమే సమాజ పురోగతిని మార్చగలదని అందుకోసమే జన విజ్ఞాన వేదిక ఉత్తమ పౌర సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తూ ఉందని అన్నారు. జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ని డెవలప్ చేసినట్లయితే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని ఆ విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. జాతీయ జనరల్ సెక్రటరీ కృష్ణాజి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్య ఆరోగ్యం పర్యావరణ రంగాల్లో పనిచేస్తుందని విద్యార్థులకు జీవన నైపుణ్యాలను నేర్పించినట్లయితే భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జెవివి పర్యావరణ కన్వీనర్ డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ నిత్యజీవితంలో జరిగే సైన్స్ కు పాఠ్యాంశాలలో ఉన్న సైన్స్ కు మధ్య తేడాలు ఉన్నాయని మనం చదువుకునే సైన్స్ ని నిత్యజీవితంలోకి అనువదించుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సిటీ కమిటీని ప్రకటించారు.
గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా జి. కొండలరావు
నగర ప్రధాన కార్యదర్శిగా విజయ కందుకూరి, కోశాధికారిగా విజయలక్ష్మిని నియమించారు.
సలహాదారులుగా హైకోర్టు న్యాయవాది కడారి ప్రభాకర్ రావు
సలహా సంఘం సభ్యులుగా మాదివాడ రామబ్రహ్మం,
తులసీరామ్,
గంజి ఈశ్వర లింగం,
ఆర్కే పద్మ, సురేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జేవివి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సుజాత రాఘవ రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సందెల విజయ్ కుమార్





**కాజిపేట్ ఆగస్టు 2 (నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత రాఘవరెడ్డి పెళ్లి రోజు సందర్భంగా వారి నివాస టేకులగూడెం ఫామ్ హౌస్ లో కలిసి గజమాల వేసి శాలువాతో సత్కరించి ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆరు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఉండాలని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ గంగుల రాజి రెడ్డి కాసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ అశోక్ చిన్న సురేందర్ దేవర రమేష్ సాయిరాజు మాచర్ల శేఖర్ వెంకటస్వామి చింటూ, గణేష్ అక్షయ్ ,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయించిన ఎన్నారై





**జనగామ జిల్లా, దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై ముప్పారపు శ్రీనివాస్ శనివారం ఎంపీ యుపిఎస్ పాఠశాలలోని చదివినందుకు పాఠశాలకు ఏదైనా మంచి పని చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన శ్రీనివాస్ కి తీగల సుదర్శన్ దాదాపు 25 వేల రూపాయలు అవుతుందని తెలపగా తన సొంత ఖర్చుతో మాట తప్పకుండా పాఠశాలకు రంగులు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం రాజు మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలోని చిన్నతనంలో చదువుకున్న తీగల సుదర్శన్ పాఠశాలను అభివృద్ధి చేయాలని ముందుకు వచ్చి రంగులు వేయించినందుకు చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి విద్యార్థులు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాజా, కీమా, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి సోదరుల ఆధ్వర్యంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజ

### తనకు తెలియకుండా ఆలయంలో పూజలు ఎలా చేస్తారని ప్రశ్నించిన ఆలయ చైర్మన్





**ఉప్పల్, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని మహంకాళి ఆలయంలో గత 26 సంవత్సరాలుగా మహంకాళి సోదరులు మహంకాళి లక్ష్మణ్, మహంకాళి నర్సింహ, మహంకాళి రాజు ఆలయంలో మహంకాళి మాత వార్షికోత్సవ పూజను నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఆలయ చైర్మన్ తెలుకల మోహన్ రెడ్డి , సభ్యులు 15 మంది ఉప్పల్ పోలీసులతో కలిసి వచ్చి కోర్టు ఆదేశాన్ని చూపిస్తూ పూజను ఆపడానికి ప్రయత్నించారు. వారు కోర్టు ఆదేశాన్ని గౌరవించలేదని పూజలను ఆపమని మహంకాళి నరసింహ వాదించి పూజలు కొనసాగించారు. తాము కోర్టు ఆదేశాల మేరకు పూజ నిర్వహిస్తున్నట్లు మహంకాళి సోదరులు తెలిపారు. శ్రీ మహంకాళి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ తెల్ల కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు తెలియకుండా ఆలయంలో పూజలు ఎలా చేస్తారని తనకు తెలుపాల్సిన బాధ్యత తమకుందని గుర్తు చేసిన తప్ప తను పూజను ఆపలేదని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాలను తాను ధిక్కరించలేదని స్పష్టం చేశారు.

# సమాచార్ హింది దినపత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ ,ఆగస్టు 2 (నమస్తే హైదరాబాద్ ):** తొలిసారిగా హిందీ సమాచార్ దినపత్రిక వరంగల్ హనుమకొండ జిల్లాలో ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్ష కార్యదర్శులు, బత్తిని రాజేందర్, కట్కూరి రవి కుమార్,అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ... ప్రజల పక్షాన నిలబడి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను నిజాయితీగా, నిర్భయంగా రాయాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న పత్రికలు, మీడియా ఉన్నది ఉన్నట్లు గా ప్రజలకు తెలియజేస్తూ వార్తలు ప్రచురించాలని అన్నారు. అంతేగాక ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సమాచారాన్ని, ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, నగరంలో ఏమైనా అన్యాయాలు, అక్రమాలు జరిగిన నిస్సంకోచంగా ప్రచురించాలని అన్నారు. ఈ సందర్భంగా సమాచార్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొలిపాక కూమార్ (మాస్టర్) పూజారి రంజిత్ గౌడ్, రాం మోహన్, బొమ్మల అశోక్, రౌత్ కమల్,సమాచార్ దినపత్రిక రిపోర్టర్ దుప్పటి శివ కుమార్, మరియు నాయకులు, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీ, ఎమ్మెల్యే లకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి





**ఉప్పల్, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ నందు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి లకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గోసుల విజయకుమార్, కిరణ్ కుమార్ లు ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చిన్న చెరువు నందు ఆట స్థలం ఏర్పాటు చేయాలని. క్లాస్ రూమ్లు పెంచాలని. మండల ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్ ప్రగతి నగర్ లో స్కూలు భవనానికి అదనపు రూములు నిర్మించి , ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, రోడ్లపై మురుగు కొన్ని నెలలుగా ప్రవహిస్తున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని, అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు గల సర్వీస్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని,అంతర్గత కాలనీలకు ఆర్టీసీ సౌకర్యం పునరుద్ధరించాలని,చిన్న చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో కంచ నిర్మాణం ఏర్పాటు చేసి చెరువులోకి వర్షపు నీరు మాత్రమే వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని. పెండింగ్ లో ఉన్న వాకింగ్ ట్రాక్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అంతర్గత ప్రధాన రోడ్లపై అక్రమ వాహనాల పార్కింగ్ చేయడం వల్ల వచ్చిపోయే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, వర్షము పడినప్పుడు రోడ్డుపై ఒకే దగ్గరికి నీరు చేరుకోవడం వల్ల వచ్చి పోయే ప్రజలకి ఇబ్బందికరంగా ఉంటుందని వివరించారు. సమస్యలు కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు అనేక . ఇబ్బందులకు గురి అవుతున్నారు అధికారులకు తెలియజేసినప్పటికీ పరిష్కారం కావడం లేదు . దయచేసి ఇప్పటికైనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్వచ్ఛంద సంస్థ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రామంతపూర్ డివిజన్లో అభివృద్ధి పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తో కలిసి ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్, సత్యా నగర్, రామ్ శంకర్ నగర్‌లలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే సివరేజ్ లైన్ పనులను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి ప్రారంభించారు. కాలనీవాసులకు ఇచ్చిన మాట ప్రకారంగా సివరేజ్ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా చివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్ బాగాయత్ ప్రాంత ప్రజలు, అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కృషి ఎంతో ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ ఎంపీ , ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, సంతోష్ గుప్తా, కుమార్ స్వామి, నారాయణదాసు, వేముల తిరుపతయ్య, పడిగం నాగేష్, అల్లాడి నిరంజన్, కల్మకల లింగం, బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి, తమ్మలి రవి, పత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టే 72 గంటల నిరవధిక నిరాహార దీక్షను విజయవంతం చేయాలి.

**( నమస్తే హైదరాబాద్):** రాష్ట్రహో ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రాంకోటి ప్రజాపతి,రాచమల్ల బాలకృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూహా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ప్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5, 6,7 తేదీల్లో ఇందిరా పార్కు వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టేహా 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు కాబోయే ముఖ్యమంత్రులమని చెప్పుకునే జిల్లా మంత్రులు, ఎంపీలుహా బీసీ రిజర్వేషన్ పైహా హాప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు.బీసీలంతా నల్లగొండ జిల్లాలో రెడ్డిలను గెలిపించుకున్నారని వారు ఇప్పటికైనా బీసీల రిజర్వేషన్ కోసం ప్రశ్నించాలని లేని పక్షంలో బీసీల చేతుల్లో భూస్థాపితం తప్పదని గుర్తు చేశారు.అడుగున ఉన్న బీసీ బిల్లులు పార్లమెంట్లో, అసెంబ్లీలకు పంపి 9వ షెడ్యూల్లో చేర్చిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత కుట్రలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపాలని చూస్తుందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీలు అంత ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులుహా వెలుగు శంకర్, దళిత సంఘం రాములు, యాదవ సంఘం దోటి గణేష్,పగిళ్ల భాస్కర్,విశ్వకర్మ సంఘంహా శ్రీనివాస చారి,నరేష్,కుమ్మర సంఘం జిల్లా నాయకులుహా నగేష్, సంధ్యారాణి, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ మహేష్ కుటుంబానికి అండగా ఉంటా: పరమేశ్వర్ రెడ్డి

## -మహేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని ఇందిరానగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బ్యాండ్ మహేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్, పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహేష్ కు కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా పరమేశ్వర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గురించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఉండే మహేష్ కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులను పరమేశ్వర్ రెడ్డి ,ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ఓదార్చారు. తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో మహేష్ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించినట్టుగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

# శ్రీ రాఘవేంద్ర నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**నాచారం, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్)** నాచారం డివిజన్ లోని శ్రీ రాఘవేంద్ర నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ శనివారం జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులైన్ లు ప్రస్తుత గృహ అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఒక అడుగు సైజు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు.

డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ, బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, సంఘం యాదగిరి, మక్తాల శేఖర్ గౌడ్, కిట్టు, మరియు దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటరెడ్డి, యాదగిరి, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాలనీలోని సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, ఆగస్టు 2 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు సిసి రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డుకు కావలసిన క్యూరింగ్ ని అదే విధంగా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, భాస్కర్ గుప్త, అనిల్, గోపాల్ రెడ్డి, దర్శన్ రెడ్డి, రుమీ, సునీత, భువన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యం యాదగిరికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**గుండాల (నమస్తే హైదరాబాద్):** గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ రెడ్డి మరియు రామచంద్రు ,మాజీ సర్పంచ్ బండారు శ్రీనివాస్, రాజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలి

### శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు

### అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్



**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్)** :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బోనాల జాతరకు ఆహ్వానం పలుకుతూ పలారం బండి కార్యక్రమం చేపడుతున్న బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొత్త శ్రీకాంత్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి జడిగె సుధాకర్ యాదవ్ వారు ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శ్రీశ్రీశ్రీ బంగారం మైసమ్మ దేవాలయం నుండి బయలుదేరునని దీనికిగాను ప్రజా ప్రతినిధులకు, బోడుప్పల్ ప్రజానీకానికి సగర్వంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. అమ్మలగన్నా అమ్మ చల్లని చూపు దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సలహాదారులు, కమిటీ మెంబర్స్ ఈగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీరాములు, రమేష్,తలరి కృష్ణ యాదవ్,ముదిగొండ బిక్షపతి, కొత్త శ్రీశైలం యాదవ్, దాసరి రమేష్ యాదవ్,శ్రీరాములు, మహేష్ , కాటేపల్లి సత్యం రెడ్డి, కళారి వెంకటేష్ యాదవ్, కటారి అశోక్ యాదవ్, జనిగే వెంకటేష్ యాదవ్, కొత్త వినోద్ యాదవ్, ఈగ మల్లేష్ ముదిరాజ్ ,తలారి మల్లేష్ యాదవ్, బజార్ కిరణ్ గౌడ్ లు ఆహ్వానం పలికారు.

# ఈ రోజు నాకెంతో స్పెషల్: మంత్రి నారా లోకేష్

తన దృష్టికి వచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తూ ప్రజలు నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు మంత్రి నారా లోకేష్. ఒకపక్క ఐటీశాఖా మంత్రిగా పెట్టుబడులు రాబట్టేందుకు.. మరోపక్క విద్యాశాఖ అభివృద్ధి కోసం సమావేశాలు నిర్వహిస్తూ, హాజరవుతూ తీరిక లేకుండా గడిపేస్తుంటారు. కానీ, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టినప్పటి నుంచి కుటుంబం కోసం.. ముఖ్యంగా తండ్రిగా తన బాధ్యతలను నిర్వర్తించలేదని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. కానీ, ఈసారి కుమారుడు దేవాన్ష్ కోసం ఒక్కరోజు సెలవు తీసుకున్నా అంటూ కుటుంబంతో కలిసి దిగిన ఫొటోను ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ అద్భుత క్షణాలు ఎంతో ప్రత్యేకమంటూ రాసుకొచ్చారు.ఏపీ మంత్రి నారా లోకేష్ ఆగస్టు 2(శనివారం)న కుమారుడు దేవాన్ష్ స్కూల్లో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కు సతీమణి నారా బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఇలా ట్వీట్ చేశారు. 'ఈ రోజు దేవాన్ష్ స్కూల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్ కోసం సెలవు తీసుకున్నా. ప్రజా జీవితంలో తీరిక ఉండదు. అందుకే ఇలాంటి క్షణాలు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తాయి. దేవాన్ష్ చిన్ని ప్రపంచం, కథలు, నవ్వు తండ్రిగా నాకెంతో అద్భుతంగా అనిపిస్తాయి. మేం నిన్ను చూసి గర్విస్తున్నాము దేవన్ష్! ' అంటూ రాసుకొచ్చారు.



# హబ్సిగూడ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

### -రూ. 32 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులు





**ఉప్పల్, ఆగస్ట్ 2 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డి నగర్ వీధి నెంబర్ -3,4, 5 లో సుమారు 32లక్షల రూపాయలతో డ్రైనేజీ పైపులైను పనులకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం డివిజన్లోని ఎస్ఎస్ నగర్ లో సుమారు 5లక్షల రూపాయలతో మంచినీటి పైపులైను పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పనులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిండేరు హనుమంతరావు ,చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,న్యాలకొండ సుమన్ రావు, జిల్లెల రవీందర్ రెడ్డి, బండి పద్మ ,రంగా రవి ,పుచ్చల అశోక్ ,రమేష్ నాయక్ ,సాదినేని గీత,మట్ట అరవింద్,జలమండలి అధికారులు జిఎం సంతోష్,ఎజిఎమ్ రజనీకాంత్ ,సూపర్వైజర్ రవీందర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

### -రూ. 2కోట్ల 47లక్షలతో సీసీ రోడ్ల ,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణయి కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్ట్ 2 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.

ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్,శాంతి నగర్,పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

సీసీ రోడ్ల మరామ్మతులకు రూ. 1కోటి 82లక్షలు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీ లో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,న్యూ విజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ ,అక్కు రవి ,టి శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి . రాజు చారి,మహేందర్ ,టి విజయ్ సింగ్ . ఏం సత్యనారాయణ చారి . ఎం సుధాకర్ రెడ్డి ,శ్రీనివాసుచందు ,విమల్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గురించి బిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మేము సిద్ధం

### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరకుడు వెంకటయ్య

**నమస్తే హైదరాబాద్ :** బి.ఆర్.ఎస్ నాయకుల దోపిడీని ప్రజలు అడ్డుకొని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. బిఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో,కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో కేవలం 20 మసాలా పాలనలో జరిగిన అభివృధి మరియు ఎస్సీ, ఎస్టీల సంక్షేమము గురించి చర్చకు మేము సిద్ధం వేదిక ఎక్కడో చెప్పండని బిఆర్ ఎస్ నాయకులను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ %ు% కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య ప్రశ్నించారు.

బి.ఆర్.ఎస్ పాలనలో వర్ధన్నపేట నియోజక వర్గంలోఅప్పటి మీ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన కాంట్రాక్ట్ ను అభివృద్ధి చేసుకున్నాడే తప్ప ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించలేదు అని ప్రశ్నించారు.

ఆనాడు బి.ఆర్.ఎస్ నాయకులు మాత్రం సీఎం రిలీఫ్ ఫండ్ నుడి మొదలుకొని దళిత బంధు వరకు 30 % పర్సెంట్ కమిషన్ లు వసూళ్లు చేసుకున్నది నిజం కదా...? అని నీలాదిశారు. ఆనాడు మీ( బి.ఆర్.ఎస్) పార్టీ కార్యకర్తలు రోడ్ల మీద ధర్నాలు చేసింది వాస్తవం కాదా? మీరు నాయకులు నలుగురికి దళిత బంధు ఇప్పించేది పోయి,మీరే దళిత బంధు తీసుకున్నారు,మీ కంటే పేదవాళ్ళు దళితులు లేరా.మీరా విమర్శించేది.

ఆనాడు బి.ఆర్.ఎస్ నాయకులు గ్రామపంచాయతీల నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు సెటిల్ మెంట్లన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలలో జరిగినట్లు అనేక సందర్భాల్లో కూడా పత్రికలో వచ్చినవి మర్చిపోయారా .

మేము ఏ రోజు కూడా మార్కెట్ యార్డులో ప్రెస్ మిట్లు పెట్టలేదు దీని పై కూడా బహిరంగ చర్చకు మేము సిద్ధం అందుకు బారాస నాయకులు సిద్ధమా అని నీలదిశారు

మేము పెట్టిన ప్రెస్ మీట్స్ అన్నియు కూడా ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వాటి వాస్తవాలు తెలియ పర్చడం కోసం ప్రెస్ మీట్స్ ఇచ్చినాము.

రాజకీయాలు అనుభవం అని చెప్పుకుంటున్న మీకు కనీసం మేము ఇచ్చిన ప్రెస్ మీట్స్ మార్కెట్ యార్డ్, క్యాంప్ కార్యాలయమా తెలుసుకోలేక పోయారంటే అధికారం లేదు అనే దేరుద్దేశం తప్ప వేరే కాదని ఈ నియోజకవర్గ ప్రజలకు అర్థమవుతుంది.

అయినా ఎవ్వరూ ఎన్ని అవాక్కులు, చేవాక్కులు పెలిన ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది ప్రజల కోసం పోరాడుతుంది.

మా నాయకుడు ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు నిత్యం ప్రజా క్షేత్రములో ఉంటూ ప్రజలతో మామేకమవుతూ ప్రజల యోగక్షేమలు తెలుసుకుంటూ నియోజక అభివృద్ధి కోసం పరితపిస్తూ అన్ని రంగాల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో



ముందుకు తీసుకుపోతున్న తిరును చూసి బిఆర్ ఎస్ నాయకులకు మింగుడు పడక ఓర్వలేని తనముతో కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అక్కసును వెళ్ళగక్కుతున్నారు.బిఆర్ ఎస్ నాయకుల తిరును నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులర్రా తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు.

# నామినేని మోహన్ రావు దంపతులకు శుభాకాంక్షలు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**నామినేని మోహన్ రావు ధర్మపత్ని లక్ష్మీ కుమారి సహస్రచంద్ర దర్శనశాంతి మహోత్సవం కార్యక్రమం శనివారం జరిగింది. ఆయన నివాసంలో కలిసి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలను తెలియజేశారు.



## సంగాల కొమురమ్మ మృతదేహానికి పూలమాల వేసి, కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ గారు..





**నమస్తే హైదరాబాద్ :** శనివారం గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన సంగాల కొమురమ్మ పలు అనారోగ్య సమస్యలతో మరణించగా వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్...ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్, యూత్ నాయకులు నాగరాజు, సంగాల సతీష్, సంగాల శ్రీధర్, సంగాల వినయ్, సంగాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న హన్మకొండ ట్రాఫిక్ సీఐ సీతా రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి పబ్లిక్ గార్డెన్ గ్రంధాలయం వద్ద రోడ్డు చాలా గుంతలు పడటంతో కొన్ని రోజులుగా వాహనదారులు వానలు పడ్డప్పుడు నీరు గుంతలలో ఉండడంతో తెలియక వాహనాలు అందులో పడుతూ వచ్చీ పోయే వాహనాలకు ఇబ్బంది అవుతుందటంతో సీఐ సీతా రెడ్డి కాంక్రిట్ రెడీ మిక్స్ తెప్పించి తనే స్వయంగా గుంతలు పూడ్చడం జరిగింది అందుకు గాను ఇలాంటి మంచి పని చేస్తున్నందుకు వాహనదారులు ట్రాఫిక్ సీఐ సీతా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు

## బైరాన్ పల్లి గ్రామ మహిళలు ట్రైనింగ్ నిమిత్తం కుట్టు మిషన్ లు కావాలని వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు





**నమస్తే హైదరాబాద్ :** బైరాన్ పల్లి గ్రామ మహిళలు ట్రైనింగ్ నిమిత్తం కుట్టుమిషన్లు మరియు ట్రైనింగ్ సెంటర్ కావాలని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడగా సానుకూలంగా స్పందించి అధికారులు త్వరలోనే బైరాన్ పల్లి గ్రామంలో కుట్టు మిషన్లు మరియు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు అలాగే గ్రామంలో వివో సెంటర్ కావాలని మహిళలు అడుగగా త్వరలోనే అధికారులతో మాట్లాడి మహిళలకు వీ వో సెంటర్ ఏర్పాటు చేసే విధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శిక్షణతో పాటు నైపుణ్య పత్రాలు తీసుకుని జిల్లాలోని గీసుగొండ మరియు రాంపూర్ టెక్స్ టైల్ పార్కులలో ఉద్యోగాలకు అప్లై చేసుకోవాలన్నారు స్వయం సంగాలుగా ఏర్పడి స్వశక్తితో ఏదగాలన్నారు ఉద్యోగాలు రానివారు సొంతంగా టైలరింగ్ షాప్ లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదాగాలన్నారు అన్నివిధాలుగా నావంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జట్టి యుగేందర్,యువజన కాంగ్రెస్ హసన్ పర్తి మండల ప్రధాన కార్యదర్శి రుద్రారపు అనిల్, సీ ఏ సునీత, బైరన్ పల్లి గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ట్రంప్ మాటను లెక్కచేయని భారత్..! ఆ దేశం నుంచి ఆయిల్ కొనుగోలు కొనసాగింపు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలు విధించినప్పటికీ.. భారత ప్రభుత్వం ట్రంప్‌ను ఏ మాత్రం లెక్కచేయడం లేదు. భారత చమురు శుద్ధి కర్మాగారాలు ఇప్పటికీ రష్యన్ సరఫరాదారుల నుండి చమురును కొనుగోలు చేస్తున్నాయి. ధర, ముడి చమురు గ్రేడ్, జాబితా, లాజిస్టిక్స్, ఇతర ఆర్థిక అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత రష్యా నుండి చమురును సేకరించాలనే నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా రష్యాపై అమెరికా, యూరపియన్ యూనియన్ ఆంక్షలు విధించలేదు. అందువల్ల మాస్కో చమురు కొనుగోలు చేయడం ఏ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు కాదు. ఇండియన్ ఆయిల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు (%వీజ%లు) ఇరానియన్ లేదా వెనిజులా ముడి చమురును కొనుగోలు చేయలేదు ఎందుకంటే ఈ దేశాలు అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. అంతేకాకుండా భారత %వీజ%లు ఎల్లప్పుడూ %ఖూ% సిఫార్సు చేసిన రష్యన్ చమురు ధర పరిమితికి కట్టుబడి ఉన్నాయని, %జుఖ% ఇటీవల రష్యన్ ముడి చమురు ధరకు 47.6 డాలర్ల పరిమితిని సిఫార్సు చేసిందని, ఇది సెప్టెంబర్ నుండి అమలు కానుంది. భారత్ తన డిమాండ్లను తీర్చుకోవడానికి దాదాపు 85 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటుందని, అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి తన ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి వ్యూహాత్మకంగా భాగస్వాములను ఏర్పాటు చేసుకుంటోంది.

రష్యా నుంచే ఎందుకు? రష్యా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తిదారులలో ఒకటి. రోజుకు దాదాపు 9.5 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తుంది. ఇది మొత్తం ప్రపంచం ఉపయోగించే దానిలో దాదాపు 10 శాతం. తాన ఉత్పత్తిలో ఎక్కువ భాగాన్ని ఎగుమతి చేస్తుంది. ప్రతిరోజూ దాదాపు 4.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు, 2.3 మిలియన్ బ్యారెళ్ల శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులు ఎగుమతి చేస్తుంది. భారత్ చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంది. మార్చి 2022లో ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యన్ చమురును ప్రపంచ మార్కెట్ నుండి నిషేధించవచ్చో లేదా



తొలగించవచ్చో అనే ఆందోళనలు తలెత్తాయి. తగినంత చమురు అందుబాటులో ఉండదని ప్రజలు భయపడ్డారు. ఫలితంగా ప్రపంచ చమురు ధరలు బాగా పెరిగాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 137 డాలర్లకు చేరుకుంది.

ట్రంప్ ఏమన్నారంటే..? భారత్ రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం అన్నారు. దీనిని 'మంచి అడుగు' అని అభివర్ణించారు. భారతదేశంపై సుంకాలు, ప్రధాని మోడీతో తన సంభాషణ గురించి ప్రశ్నించినప్పుడు, ట్రంప్ మాట్లాడుతూ, "భారతదేశం ఇకపై రష్యా నుండి చమురు కొనుగోలు చేయబోదని నాకు అర్థమైంది. ఏమి జరుగుతుందో చూద్దాం." అని అన్నారు.

## ఆకుపాటిని ఆశీర్వదించిన శ్రీకాళహస్తి ఆలయ పురోహితులు

**నమస్తే హైదరాబాద్ :** శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామిని, మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఆకుపాటి వెంకటేష్ తో ఉన్న పరిచయంతో శ్రీకాళహస్తి ఆలయ పురోహితులు జిల్లా ఎంపీటీసీ ల సంఘం ఆకుపాటి నివాసానికి వచ్చి ఆకుపాటి కుటుంబ సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బంధు మిత్రులు ఖుషీ రాయల్ , జైరామ్ రాయల్ , నరసింహ రావు , నారాయణ , సాయి తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు, పవన్‌లపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు, పవన్‌లు ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళుతున్నారని కొనియాడారు. శనివారం నాడు మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్లో పలు జాతీయ రహదారుల శంకుస్థాపన, జాతికి అంకితం చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. 'సీఎంగా చంద్రబాబు దేశానికి విజన్ చూపారు. కన్నును దానం చేయవచ్చు. విజన్‌ను చేయలేము. భవిష్యత్తుపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరం.నాలెడ్జిని వెల్త్‌గా మార్చేదే విజన్. ఏపీలో లక్ష కోట్ల పనులు చేస్తాం. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారు అవుతాయి. నాయకత్వం, ప్రభుత్వం మంచిగా ఉంటే అభివృద్ధి సాధ్యం అవుతుంది. పోలవరానికి హెలికాప్టర్‌లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుండటం చూశాం. గోదావరి నుంచి కావేరి వరకు నీటిని ఉపయోగించుకోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది. నీటి వినియోగం సరిగా లేదు. నా దగ్గర ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది. వెబ్ సైట్లో వాటి వివరాలు(రోడ్ ప్రాజెక్టుల గురించి) ఉంచుతాము.ఆరు నెలలకు ముందు జపాన్‌ను వెనక్కి నెట్టి మనం ఆ స్థానానికి ఎగబాకాం. మన రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాదు. ఇంధన దాతలు కూడా. గతంలో ఇథనాల్‌ను దేశీయ ఇంధనంలోకి తేవడం వల్ల ఎంతో ఖర్చు తగ్గింది. ఇదంతా రైతుల వల్లే సాధ్యం అయ్యింది. నేను ఏది చెపుతానో.. అది చేసి చూపుతా. అందులో సందేహం లేదు. ఇథనాల్‌ను డీజిల్‌లోనే కాదు ఎయిర్ ఫ్యూయల్‌లో కూడా చూస్తున్నాం. నేను ఎలక్టిక్ కార్‌ను ప్రారంభించినప్పుడు కొందరు పాత్రికేయలు కారు ఆగిపోతే ఏం చేస్తారని అడిగారు. ఇప్పుడు ఏకంగా ఎలక్ట్రిక్ బస్సులు కూడా వచ్చాయి. బ్యాటరీల తయారీల్లో నూతన మార్గాలు వచ్చాయి. అయిదేళ్లలో భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీ చాలా ముందుకు వెళుతుంది' అని అన్నారు.

## ఏ.ఎస్పి. రోహిత్ కుమార్ చౌదరి ఆకస్మిక తనిఖీ



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ ను ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి అకస్మికంగా తనిఖీ చేశారు. కేసు ఫైల్స్ రికార్డులను పరిశీలించారు. ఫ్యాక్షన్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.అనంతరం దిమ్మగుడి గ్రామస్తులు గ్రామంలో మొహరం పండుగ ప్రచారం ంతంగా సహరించి న తగిన బంధువు ఏర్పాటు చేసిన ఏపీ గారిని సన్మానించారు.

## వైభవంగా నారసింహుడి కల్యాణం



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కొత్తపేటలో వెలసిన నవ అహోబిల లక్ష్మీనరసింహస్వామి క ల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చ కులు ఉదయమే ఆలయంలో స్వామి వారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకా లు, అలంకరణలు, పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్స వ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలం కరించి వేద మంత్రోచ్చారణల నడుమ కల్యాణాన్ని వైభవంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తర్వాత సాయత్రం ఉత్సవ మూర్తులను పల్లకిలో గ్రామ పురవీధుల గుం డా ఊరేగించారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారి మూలవిరాట్

# తిరుమలయాపల్లి గ్రామంలో డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి






**నమస్తే హైదరాబాద్ :** రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ %డ% మెయింటెనెన్స్ (ఓ%డ% ఎం) నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్‌లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగాఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు..ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాళ్లలో కూడా శుద్ధి పనులు దశలవారీగా చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ మరియు మండలం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం- ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫారం ప్రారంభం చేస్తూ, మన తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతామని కోదాడ శాసన సభ్యురాలు అయిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు అన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పది లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలోనే మూడు కోట్ల అరవై ఆరు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్, ముగ్గురు స్టాఫ్ నర్సులతో కల్పి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రాహబిస్టేషన్ సెంటర్ ను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, కోదాడ ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ దశరథ, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమదన చంద్రావు, మధు, ఈదులు కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం, బాగ్దాద్, భాజన్, ముస్తఫా, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే భాష్యం :





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ కోసూరు మార్కెట్ యార్డులో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 5000 రూపాయలు,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 2000 రూపాయలను మొత్తం 7000 రూపాయలను లబ్ధిదారులైన రైతులకు అందజేసిన ఎమ్మెల్యే.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ 6 పథకాల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే

మూడు దఫాలుగా ఏడాదికి 20,000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే

రైతన్నల ధీమాకు చంద్రన్న పాలనలో పునాదులు పడుతున్నాయన్న ఎమ్మెల్యే.

జగన్ పాలనలో నిర్లక్ష్యం చవిచూసిన రైతుకు ఇప్పుడు చంద్రన్న పాలనలో భరోసా లభిస్తోందన్న ఎమ్మెల్యే.

రైతులకు అందిస్తున్న సహాయం రైతుకు ఇచ్చే గౌరవంగా కూటమి ప్రభుత్వం భావిస్తుందన్న ఎమ్మెల్యే.

రైతన్న ఖాతాలోకి నేరుగా నిధులు జమ చేయడం కూటమి ప్రభుత్వ అవినీతి రహిత పాలనకు నిదర్శనమన్న ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం లేకుండా ప్రతి విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్న ఎమ్మెల్యే

రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే

రైతుల నుంచి వచ్చిన ప్రతీ సమస్యపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేసి వారికి అండగా నిలుస్తామన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# పోలీస్ కానిస్టేబుల్ గా సీనియర్ ఖోఖో క్రీడాకారుడు సుధీర్





**నమస్తే హైదరాబాద్ :** కృష్ణ జిల్లా: గుడివాడ పట్టణానికి చెందిన చెందిన సీనియర్ జాతీయ ఖోఖో క్రీడాకారుడు నత్తా సుధీర్ కానిస్టేబుల్ ఎంపికయ్యి జిల్లాలో ఎంతోమంది కోకో క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచాడు . హెూంగార్డు కోటాలో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సుధీర్ ని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు పుష్పగుచ్ఛనిచ్చి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గంగాధర్ మాట్లాడుతూ సుధీర్ హెూంగార్డుగా ఎంతో నిజాయితీ నిబద్ధతతో పనిచేసే ఉన్నత అధికారుల మన్ననలను పొందాడని అన్నారు. ఎంతో పట్టుదల కృషితో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పొందాడని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ కి కృష్ణాజిల్లా ఖోఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని సత్య ప్రసాద్, మడకా ప్రసాద్, కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ సంఘ కార్యదర్శి గోగులమూడి విజయ్ కుమార్, జిల్లా సీనియర్ ఖోఖో క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి రమేష్





**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన కందిక ప్రకాష్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై అనంతరం 65వ డివిజన్ పరిధిలోని ఎల్లపూర్ గ్రామానికి చెందిన కామిద్రి రాకేష్ తల్లి గారైన కామిద్రి పైడమ్మ మరియు 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన చిర్ర రాజు తండ్రి గారైన చిర్ర సాయిలు గౌడ్ ఇటీవల మరణించగా నేడు వారి నివాసాలకు వెల్లి వారి చిత్రపటాలకు నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

# స్వాధీనం చేసిన రూ.11 కోట్లు బ్యాంకులో జమ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు ఇవాళ(శనివారం) డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సిట్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు. కాగా, తొలుత సీజ్ చేసిన రూ.11 కోట్లను బ్యాంక్‌లో డిపాజిట్ చేయకుండా అడ్డుకోవాలని ఏసీబీ కోర్టులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. సీజ్ చేసిన నోట్ల సీరియల్ నంబర్స్ నోట్ చేయకుండా బ్యాంకులో సిట్ డిపాజిట్ చేసేందుకు సిద్ధమైందని పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కోర్టుకు హాజరవ్వాలని ఐవోకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. లిక్కర్ స్కాంలో సీజ్ చేసిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు ఏసీబీ కోర్టుకు ఐవో తెలిపారు. బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన వివరాల డిపాజిట్ ఫార్మ్ ఇవ్వాలని రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు కోరారు. డిపాజిట్ వివరాలను ఐవో ఏసీబీ కోర్టుకు అందజేశారు.

# శావల్యాపురం మండలంలో స్మశానాలు లేని గ్రామాలను గుర్తించాలి-

## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా శావల్యపురం శావల్యాపురం మండలంలో స్మశానాలు లేని గ్రామాలను గుర్తించాలి- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ శావల్యాపురం మండలం కమర్లపూడి గ్రామానికి ఒక కార్యక్రమానికి వచ్చిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మండల కమిటీ సభ్యులతో సమావేశమైన ఆయన మండలంలో ఇప్పటికీ మాలలకు స్మశానాలు లేకపోవడం దురదృష్టకరమని ఒక మనిషి చనిపోతే పాతి పెట్టడానికి భూమి కోసం అడుక్కునే రోజులు స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా దళితులకు ప్రధానంగా మాలలకు స్మశాన భూములు లేకపోవటం కేవలం ఇది పాలకుల వైఫల్యం అని రెవెన్యూ అధికారులు వేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతుంటే ఏ విధమైన స్పందన లేని అధికారులు కనీసం వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రతి పల్లెకు సుమారు రెండు ఎకరాల స్మశాన భూములు కేటాయించాలని ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశానాలు లేని గ్రామాలను గుర్తించాలని ఆయన అన్నారు రానున్న రోజులలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా స్మశానాలు లేని గ్రామాలను మాలమహానాడు కమిటీ గుర్తించి గ్రామాల ప్రజలతో పెద్ద కార్యాచరణ జిల్లా కేంద్రంలో చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పమిడిపల్లి ఇజ్రాయిల్, శావల్య పురం మండల అధ్యక్షులు కోమ్మ తోటి రవి, వినుకొండ పట్టణ అధ్యక్షులు రాయని చిన్న, రాయపూడి శ్రీను, కొమ్మ తోటి చంటి తదితరులు పాల్గొన్నారు.

...

# తల్లి పాల వారోత్సవాలు




**నమస్తే హైదరాబాద్ :** 2 సెక్టార్ సీడీపీఓ మాధవి లత సూచనల మేరకు సూపర్వై జర్ సునీత అధ్యక్ష తన నూఖవరం అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం శనివారం జరిగింది. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు మొదటి టీకా బిడ్డకు కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. అని పుట్టిన గంట లోపు ముర్రు పాలు పట్టించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ధనలక్ష్మి, భారతి, ర మ,మనోహర, తదితరులుపాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి ప్రతిరూపం నల్లగొండ రాయానికి ప్రత్యేక పూజలు





**నమస్తే హైదరాబాద్ :** పెద్దవడుగూరు మండల కేంద్రమైన పెద్దవడుగూరులోని నల్లగుట్ట సమీపంలో వెలసిన నల్లగొండ రాయుడు ఆయనకు ప్రత్యేక పూజలు ఆకాశ దీవందీవం నిర్వహించారు. మండలంలోని భక్తాదులు పూజలు నిర్వహించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సప్తహం, కార్యక్రమాన్ని 'నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తాదులు పాల్గొన్నారు. కుమ్మరి లింగన్న శివారెడ్డి, గాజుల శివశంకర, పసల నారాయణస్వామి, తెలికి రాఘవేంద్ర, తలార సూరి, జెడ్ శ్రీనివాసులు రెడ్డి, ఈశ్వరప్ప,భక్తిశ్రద్ధలతో స్వామివారికి సేవ చేసినారు సి. రాము రిపోర్టర్ పెద్దవడుగూరు

# రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన.. ఎందుకో తెలుసా?



**ఏపీ ప్రజలకు నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ శుభవార్త చెప్పారు. అమరావతిలో బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు తెలిపారు. ఈ నెల13న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. అమరావతిలో హాస్పిటల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన బాలకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు.**

ఏపీ రాజధాని అమరావతిలో బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆహాస్పిటల్ నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు నటుడు బాలకృష్ణ తెలిపారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం.. అనంతవరంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమాకి ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. మహిళా సాధికారతపై బలమైన సందేశం ఇచ్చే చిత్రంగా భగవంత్ కేసరి నిలిచిందని పేర్కొన్నారు. "సినిమాలు అయినా, ఆస్పత్రులు అయినా.. ప్రజల్లో చైతన్యం కలిగించడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు.

బసవతారకం ఆస్పత్రి దేశస్థాయిలో గుర్తింపు పొందింది

బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి దేశంలోనే టాప్ 3,4 హాస్పిటళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. అక్కడ అవలంబించే చికిత్సా విధానాలు ఇప్పుడు జాతీయస్థాయిలో అనుసరించబడుతున్నాయి. అమరావతిలో కూడా అదే స్థాయిలో ఆస్పత్రిని నిర్మించబోతున్నాం. వీలైనంత త్వరగా అమరావతిలో నిర్మాణం ప్రారంభిస్తాంఅని బాలకృష్ణ తెలిపారు.

# అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ నిధులు విడుదల... ఏం ఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** ,,ప్రతి రైతు కుటుంబానికి భరోసా కలిగించేలా పాలన కొనసాగుతుందని, ప్రతి రైతుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో కలయిక కల్యాణమండపం లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాఆయన హాజరయ్యారు. కావలి నియోజకవర్గానికి రూ.12,03,55,000 లను మంజూరు కావడంతో మెగా చెక్కును అధికారులతో కలిసిఆయన ఆవిష్కరించారు. అర్హులైన ప్రతి రైతు అకౌంట్ లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి చరిత్ర లో ఎన్నడు లేని విధంగా రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రకృతి పులకించిపోయి సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి అన్నారు. జిల్లా లో సోమశిల, కండలేరు డ్యామ్ లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వమని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కృషి ఫలితమని అన్నారు. కావలి నియోజకవర్గంలో అన్ని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉన్నాయన్నారు. రైతుల భవిష్యత్తు బాగుండాలనే ఆశయంతో 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు సహాయం చేయడం మా ప్రభుత్వ ధ్యేయమని, రైతుల పట్ల శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పీఎం మోడీకి కృతజ్ఞతలను తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 6,000 రూపాయల సాయాన్ని అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలను మూడు విడతల్లో చెల్లించనుందన్నారు. మొదటి విడతగా 7,000 రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. పంట సాగు కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు సబ్సిడీలో అందించనున్నట్లు పేర్కొన్నారు. నీటి వనరులు, వర్షపాతం ఈ సీజన్‌లో అనుకూలంగా ఉండటంతో రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రైతులు ఎదుర్కొన్న కష్టాలు తిరిగి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రభుత్వ కట్టుబాటుకి నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకోకుండా, దోచుకునే పాలన సాగించాయన్నారు. మేము రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులు కలిసి రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, రైతులు, రైతు నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి. నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** ,రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని ఇం టూరి నాగేశ్వరరావు అన్నారు. మండలం పలుకూరు లో అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శనివారం ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రైతులు కళ్ళల్లో సంతోషమే తమ అజెండా అని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శేషారెడ్డి, అబ్దుల్ రెహమాన్ మండల పార్టీ అధ్యక్షులు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల మాల్యాద్రి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలుకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, బూర్సు మాలకొండయ్య ఈదర సుధాకర్, బెల్లం వెంకటేశ్వర్లు స్వర్ణ శ్రీను ఈదర సింగయ్య చెంబేటి శీను తన్నీరు బాబురావు, చెంబే టి హరిబాబు యడ్లపల్లి వెంకట నరసింహం, కాట్రగడ్డ మధుసూదన్ రావు, మద్దినేని ప్రభాకర్, నలదల నరసింహం, కూనం సుబ్బారెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర రెడ్డి నాదెళ్ల వెంకటరమణయ్య, షేక్ రఫీ, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరి శైలజ , ఆయాగ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర పార్లమెంట్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులపై మేస్త్రుల అరాచకం తగదు !

## డ్రైవర్లకు వేతనాలు పెంచాలి..

## శానిటరీ ఇన్స్పెక్టర్ పై వివక్షత తగదు !



**నమస్తే హైదరాబాద్ :**మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు పనులు సక్రమంగా నిర్వహించడం వల్ల కందుకూరు మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. అటువంటి పారిశుద్ధ్య కార్మికులపై మేస్త్రులు పెత్తనం చెలాయిస్తూ వారిని అవమానపరిచే విధంగా వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు సరికాదని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి కృష్ణ వై ఆనందమోహన్ లు అన్నారు. కోటారెడ్డిభవన్ లో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ అధ్యక్షతన శనివారం ఏఐటియుసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని మాట్లాడుతూ సచివాలయ శానిటరీ సెక్రటరీ లు ఉండగా పారిశుద్ధ కార్మికులకు మేస్త్రులుగా ఉన్న వ్యక్తులు పనులు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మేస్త్రిలు సైతం పారిశుద్ధ కార్మికుల లెక్కలోనే జీతాలు తీసుకుంటున్నారని అలాంటప్పుడు మేస్త్రీలు పనులు చేయకుండా పారిశుద్ధ్య కార్మికులపై పెత్తనం ఎలా చలా ఇస్తారని ప్రశ్నించారు. పారిశుద్ధ కార్మికులకు సమస్యగా మారిన మేస్త్రీల వ్యవహారంను పరిష్కరించాల్సిన కందుకూరు మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టించుకోకపోవడం సరికాదని వారు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సచివాలయ శానిటరీ సెక్రటరీలు అందరూ పనులను చెబుతున్న తరుణంలో ఇద్దరు సెక్రటరీలు పారిశుద్ధ్య కార్మికులకు పనులు చెప్పకుండా మేస్త్రీలను చెప్పమని మాదేమీ లేదు మేస్త్రీలే మీకు సెక్రటరీలు వారి మాట వినాల్సిందే అన్న ధోరణిలో దాదాపు ఐదు రోజుల నుంచి పారిశుద్ధ కార్మికులను ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. పారిశుద్ధ కార్మికులపై మేస్త్రీలు చేస్తున్న పెత్తనాన్ని సంబంధిత అధికారులు కలుగజేసుకొని పరిష్కరించకపోతే పారిశుద్ధ కార్మికులదరినీ కలుపుకొని కందుకూరులో సమ్మె చేసేందుకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

డ్రైవర్లకు జీతాలు పెంచాలి

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులలో ప్రథమంగా ట్రాక్టర్లకు డ్రైవర్లుగా వెళ్తున్న వారికి పారిశుద్ధ్య కార్మికులకన్నా రాష్ట్రంలో అన్నిచోట్ల జీతాలు ఎక్కువగా ఇస్తున్నారు.అయితే కందుకూరులో మాత్రం డ్రైవర్లకు కూడా పారిశుద్ధ కార్మికులకు ఇస్తున్న జీతాలు ఇవ్వటం సరికాదని వారికి వెంటనే జీతాలు పెంచాలని కోరారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ పై వివక్షత తగదు

కందుకూరు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కొండయ్య పై అధికారులు వివక్షత చూపటం సరికాదని వారు మండిపడ్డారు. దాదాపు నాలుగు నెలల పాటు ఆయనకు వేతనాలు చెల్లించకుండా కొండయ్యను ఇబ్బందుల పాలు చేయటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కొండయ్యకు జీతాలు ఎందుకు ఆపారు అనేది సంబంధిత అధికారులు తెలపవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు. కొండయ్య కు జీతాలు రాని కారణంగా అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే ఆయనకి రావలసిన వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ తరపున కార్యాచరణ రూపొందించుకొని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు అన్నారు. కొండయ్యకు న్యాయం జరగకపోతే ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల 2025 - 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఈరోజు 2025 - 2026 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన ప్రారంభం జరిగింది. చార్టెడ్ ప్రెసిడెంట్ మరియు డిస్టిక్ చైర్ పర్సన్ లయన్ కొణతం సీతారాంరెడ్డి కి సభ్యత్వం అందజేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్బులో సభ్యత్వం అనేది సేవా మార్గాలకు ఒక ద్వారం అని, సేవ చేయడం ద్వారా కలిగే మానసిక సంతృప్తి అమూల్యమైనది. అందరూ ఈ సంస్థలో చేరి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్ సభ్యులు చిలక రాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా



## అందరితో నటించింది.. కానీ నాగార్జునను మాత్రం రిజెక్ట్ చేసింది

టాలీవుడ్ కింగ్ నాగార్జునకు ఇండియా వైడ్ గా ఉన్న ఫ్యాన్స్ గురించి, క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అక్కినేని నాగేశ్వరావు వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాగార్జున.. హీరోగా ప్రత్యేక స్థాయిని సొంతం చేసుకున్నారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు నాగ్. తెలుగు రాష్ట్రాల్లో అమ్మాయిల ఫాలోయింగ్ ఎక్కువగా ఉన్న హీరోల్లో మొదటి వరసలో నాగార్జున ఉంటారు. మన్మధుడు నాగార్జున ఎంతో మంది హీరోయిన్స్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. సీనియర్ హీరోయిన్స్ దగ్గర నుంచి ఇప్పటి జనరేషన్ యంగ్ హీరోయిన్స్ తో కూడా నాగ్ నటించారు. సీనియర్ హీరోయిన్స్ రమ్యకృష్ణ, సౌందర్య, రోజా, మీనా, శ్రియా, ఆర్తి అగర్వాల్, అనుష్క, స్నేహ, నయనతార వంటి స్టార్స్ అందరూ నాగార్జునతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నవారే అలాగే రకుల్, ఆషిక రంగనాథ్ లాంటి యంగ్ హీరోయిన్స్ తో కూడా రొమాన్స్ చేశారు నాగార్జున.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో సూపర్ హిట్స్ అందుకుని టాప్ హీరోయిన్లుగా కొనసాగుతున్న ముద్దుగుమ్మలందరూ నాగార్జునతో నటించినవారే. కానీ హీరోయిన్ మాత్రం నాగార్జునతో ఒక్క సినిమా కూడా చేయలేదు. అలాగని ఆమె చిన్న హీరోయిన్ కాదు.. ఇండస్ట్రీని ఊపేసిన భామ ఆమె.. స్టార్ హీరోలందరితో కలిసి నటించింది. కానీ నాగార్జునతో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? నాగార్జునతో ఒక్క సినిమా కూడా చేయని టాప్ హీరోయిన్ మరెవరో కాదు.. ఒకప్పటి అందాల రాశి రంభ. 16 ఏళ్లకే కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు.. తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకుంది. రాజేంద్ర ప్రసాద్ ఆ ఒక్కటీ అడక్కు సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మెగాస్టార్ చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, రజినీకాంత్ జేడీ చక్రవర్తి వంటి స్టార్ హీరోలతో అనేక చిత్రాల్లో నటించింది. అంతేకాదు..అప్పట్లోనే గ్లామర్ రోల్స్ చేస్తూ కుర్రకారుకు కునుకు లేకుండా చేసింది ఈ వయ్యారి భామ.అప్పట్లో విపరీతమైన క్రేజ్ ఉన్న రంభ.. నాగార్జునతో మాత్రం ఒక్క సినిమా చేయలేదు. అయితే నాగార్జునతో సినిమా ఆఫర్స్ వచ్చినప్పటికీ రంభ రిజెక్ట్ చేసిందని టాక్ వినిపిస్తుంది. ఎందుకంటే.. అప్పట్లో నాగ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో హలో బ్రదర్ ఒకటి. డైరెక్టర్ ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగ్ డ్యూయర్ రోల్ చేశారు. ఇందులో రమ్యకృష్ణ, సౌందర్య హీరోయిన్లుగా నటించారు. అయితే ఈ చిత్రంలో రమ్యకృష్ణ కంటే ముందుగా రంభను ఎంపిక చేసుకున్నారట డైరెక్టర్. రంభను కన్ఫార్మ్ చేసి డైట్స్ కూడా బుక్ చేశారట. కానీ నాగార్జున రమ్యకృష్మ కావలాని పట్టుబట్టడంతో రంభను తొలగించి ఆమెను తీసుకున్నారట. దీంతో ఆ తర్వాత నాగ్ పక్కన నటించే ఛాన్స్ వచ్చినప్పటికీ రంభ రిజెక్ట్ చేసిందట. కానీ డైరెక్టర్ ఈవీవీ కోరిక మేరకు హలో బ్రదర్ సినిమాలో ఓ పాటలో మెరిసింది రంభ. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న రంభ త్వరలోనే రీ ఎంట్రీ ఇవ్వనుందని తెలుస్తుంది.




## రాత్రి నిద్రకు ముందు.. ఓ టేబుల్ స్పూన్ పీనట్ బటర్ తిన్నారంటే..!



పీనట్ బటర్.. అదేనండీ వేరుశనగ వెన్న తెలియని వారుండరు. చాలా మంది రోజూవారీ అవసరాలకు ఇంట్లో వినియోగిస్తుంటారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా పోషకాలను అందిస్తుంది. ఇందులో ప్రోటీన్, శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు, పలు రకాల విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి శక్తిని అందిస్తాయి. అందుకే పీనట్ బటర్ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారంగా పరిగణించబడుతుంది. దీని ఇతర ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

గుండె ఆరోగ్యానికి కొండంత అండ

వేరుశెనగ వెన్నలో లభించే సహజ కొవ్వులు గుండెకు ఎంతో మేలు చేస్తాయి. అవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అంతే కాదు వేరుశెనగ వెన్నలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. వేరుశెనగ వెన్నలోని పోషకాలు, ముఖ్యంగా ఫైబర్, ప్రోటీన్, మంచి కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వేరుశెనగ వెన్న బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఆకలిని నియంత్రించడానికి దీనిని తినవచ్చు.

మంచి నిద్రకు కాస్తింత పీనట్ బటర్..

రాత్రి పడుకునే ముందు ఒక చెంచా వేరుశెనగ వెన్న తినడం వల్ల కమ్మని నిద్ర పడుతుంది. ఇందుకు అవసరమైన పోషకాలు కూడా లభిస్తాయి. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ మెదడులో సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది మంచి నిద్రను కలిగిస్తుంది. వేరుశెనగ వెన్నలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి ఇది చాలా అవసరం. మంచి రాత్రి నిద్రకు, ఉదయం ఉత్సాహంగా మేల్కొనడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, వేరుశెనగ వెన్నను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్నికూడా తగ్గిస్తుందట. ఇందులో ఉండే అమైనో ఆమ్లం అర్జినిన్ గుండె జబ్బుల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడే అధిక ఫైబర్ కంటెంట్ వేరుశెనగ వెన్నలో పుష్కలంగా ఉంటుంది.

## రాత్రిపూట పెరుగు తినకూడదా..? తింటే ఏమవుతుంది..?

భారతీయ ఆహారంలో పెరుగు ఒక ముఖ్యమైన భాగం. ఇది రుచిలో మాత్రమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వేసవిలో చల్లదనాన్ని అందించడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు పెరుగు అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. కానీ రాత్రిపూట తింటే అది కూడా హాని కలిగిస్తుందా? రాత్రిపూట పెరుగు తినడం వల్ల మీ ఆరోగ్యానికి నెమ్మదిగా ఎలా హాని కలుగుతుందో డాక్టర్ రూపాలి జైన్ వివరిస్తున్నారు. పురాతన కాలం నుండి పెరుగు ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ఇందులో ప్రోబయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ ప్రతిదానికీ సరైన సమయం ఉంటుంది. ఇది పెరుగు విషయంలో ప్రత్యేకంగా వర్తిస్తుంది.

జీర్ణవ్యవస్థపై ప్రభావాలు: రాత్రిపూట శరీర జీవక్రియ కార్యకలాపాలు నెమ్మదిస్తాయి. అటువంటి పరిస్థితిలో పెరుగు వంటి భారీ, చల్లబరిచే ఆహారాలు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి.

కఫం, శ్లేష్మం పెంచుతుంది: ఆయుర్వేదం ప్రకారం.. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కఫ దోషం పెరుగుతుంది. ఇది గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లేదా ఉదయం నిద్రలేచినప్పుడు బరువుగా అనిపించడానికి కారణమవుతుంది.

జలుబు, దగ్గు వచ్చే అవకాశం: దాని చల్లని స్వభావం కారణంగా రాత్రిపూట పెరుగు తినడం వల్ల జలుబు, ఫ్లూ, దగ్గు వచ్చే అవకాశం పెరుగుతుంది. ముఖ్యంగా ఇది పిల్లలకు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది.

చర్మంపై ప్రభావాలు: కొంతమందికి రాత్రిపూట పెరుగు తిన్న తర్వాత చర్మ అలెర్జీలు, మొటిమలు లేదా దురద కూడా ఎదురయ్యాయి. ఇది అంతర్గత మంటకు సంకేతం కావచ్చు.

కీళ్ల నొప్పులు పెరగడం: కీళ్ల నొప్పులతో బాధపడేవారు రాత్రిపూట పెరుగు తినడం వల్ల కీళ్ల నొప్పులు మరింత పెరుగుతాయని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి.

రాత్రిపూట పెరుగు తినవలసి వస్తే?:

రాత్రిపూట పెరుగు తినే అలవాటు ఉంటే, అందులో కొద్దిగా నల్ల మిరియాలు కలిపి తినాలని డాక్టర్ రూపాలి జైన్ సూచిస్తున్నారు. ఇది దాని కూలింగ్ ప్రభావాన్ని కొద్దిగా సమతుల్యం చేస్తుంది. పెరుగు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ దానిని సరైన సమయంలో తీసుకోవాలి. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కలిగే హానిని విస్మరించవద్దు. మెరుగైన ఆరోగ్యం కోసం మీ ఆహారంలో సమతుల్యతను కాపాడుకోండి. నిపుణుల సలహాలను పాటించండి.

## బుమ్రాను తలుచుకుని కన్నీటిపర్యంతం అయిన సిరాజ్.. వీళ్లద్దరి బ్రొమాన్స్ అదుర్స్

ఓవల్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో, టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్ నుండి వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న జస్ప్రీత్ బుమ్రా గుర్తుకు వచ్చి సిరాజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. బుమ్రా వెళ్లేటప్పుడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి సిరాజ్ వివరించాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసిన తర్వాత, బీసీసీఐ ఒక వీడియోను షేర్ చేసింది. అందులో ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సిరాజ్ మాట్లాడుతూ.. “జస్సీ భాయ్ (బుమ్రా) వెళ్లేటప్పుడు, నేను అతడిని ‘భయ్యా, ఎందుకు వెళ్తున్నారు? నేను ఐదు వికెట్లు తీస్తే ఎవరిని కౌగిలించుకోవాలి ? అని అడిగాను” అని చెప్పాడు. సిరాజ్ ప్రశ్నకు బుమ్రా ఇచ్చిన సమాధానం చాలా హృద్యంగా ఉందని సిరాజ్ తెలిపాడు. “నేను ఇక్కడే ఉంటాను, నువ్వు ఐదు వికెట్లు తీసుకో చాలు” అని బుమ్రా బదులిచ్చాడని సిరాజ్ తెలిపాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై ఆడేందుకు బౌలర్లకు చాలా మంచి అవకాశం లభిస్తుందని సిరాజ్ చెప్పాడు. “ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉండటం ఆనందంగా ఉంది. కానీ, మనం మ్యాచ్ గెలిస్తే ఇంకా బాగుంటుంది” అని సిరాజ్ అన్నాడు. మహ్మద్ సిరాజ్ ఇప్పటివరకు ఈ సిరీస్‌లో 35.67 సగటుతో 18 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. ఈ జాబితాలో రెండో స్థానంలో బెన్ స్టోక్స్ (17 వికెట్లు) ఉన్నాడు.ఐదవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 224 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లాండ్ 247 పరుగులు చేసి 23 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ నాలుగు వికెట్లు తీయగా, ఆకాష్ దీప్ ఒక వికెట్ పడగొట్టాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి, టీమిండియా 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యంలో ఉంది. టీమిండియా తరపున ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉండగా, ఆకాశ్ దీప్ సింగ్ 4 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 7 పరుగులు, సాయి సుదర్శన్ 11 పరుగులు చేసి తక్కువ స్కోరుకే వెనుదిరిగారు.




## సెంచరీతో చెలరేగిన జైస్వాల్.. బ్యాటింగ్‌తో ఆ విమర్శలకు చెక్..

ఇండియా %-% ఇంగ్లాండ్ చివరి టెస్ట్ జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ తక్కువ 247 రన్స్‌కే ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిలకడగా ఆడుతోంది. గిల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్ తక్కువ పరుగులకే ఔట్ అయినా.. ఓపెనర్ యశస్వి జైస్వాల్ మాత్రం అదరగొట్టాడు. నిలకడగా ఆడి సెంచరీతో మెరిశాడు. జట్టు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 2రన్స్‌కే అవుట్ అయిన సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం జైస్వాల్ సెంచరీతో చెలరేగాడు. ఇవాళ్టి బ్యాటింగ్‌తో విమర్శకులకు సమాధానం ఇచ్చాడు. నిజానికి జైస్వాల్ లీడ్స్ టెస్ట్‌లో 101 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దీని తర్వాత మళ్లీ సెంచరీ చేయలేడు. ఇప్పుడు, జైస్వాల్ తన టెస్ట్ కెరీర్‌లో 127 బంతుల్లో ఆరో సెంచరీ పూర్తి చేసుకుని విమర్శకుల ప్రశంసలు పొందాడు.

ఇంగ్లాండ్‌పై 4 సెంచరీలు

ఓవల్ గ్రౌండ్‌లో తన టెస్ట్ కెరీర్‌లో ఆరో సెంచరీ సాధించిన జైస్వాల్, ఇంగ్లాండ్‌పై నాలుగు సెంచరీలు చేశాడు. ఇంగ్లాండ్‌తో పాటు ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌పై ఒక సెంచరీ చేశాడు. లీడ్స్ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 101 పరుగులు చేసిన జైస్వాల్, ఎడ్జ్‌బాస్టన్, మాంచెస్టర్‌లలో అర్ధ సెంచరీలు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 87 రన్స్ సాధించగా.. మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 58 పరుగులు చేశాడు. దీనితో పాటు జైస్వాల్ రెండుసార్లు డకౌట్ అయ్యాడు.

సచిన్, కోహ్లీల రికార్డ్ బ్రేక్

జైస్వాల్ 2వేల రన్స్ చేసి సచిన్, కోహ్లీ రికార్డులను బ్రేక్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌లోనే 2వేల పరుగులు పూర్తి చేశాడు. 40 టెస్ట్ ఇన్నింగ్స్‌లో పూర్తి చేసి సరికొత్త రికార్డు నమోదు చేశాడు. దీంతో అతి తక్కువ ఇన్నింగ్స్‌లలో రెండు వేల పరుగులు పూర్తి చేసిన తొలి భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. జైస్వాల్‌కు ముందు రాహుల్ ద్రవిడ్, మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ టెస్ట్ క్రికెట్‌లో రెండు వేల పరుగులు పూర్తి చేశారు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..